# గేటు

కలువకొలను సదానంద




వెంకటలక్ష్మి ముఖాన్ని చూస్తూ అన్నం తింటున్నాడు కన్నయ్య. అన్నం వేడిగా వుంది. వెంకటలక్ష్మి ముఖంకూడా వేడిగానే వుంది. ఆ ముఖంలో కోపం వుంది... ముచ్చటైన వెంకటలక్ష్మి ముఖం కోపం వస్తే ఇంకెంత ముచ్చటగా వుంటుంది?... రెండు రోజులుగా ఆ ముఖం ఎంతో ముచ్చటగా వుంది.

"ఏం బతుకో? ఆడబతుకు! స్వాతంత్ర్యం లేని బతుకు!..." అంటూ వడగాడ్పులా విరుచుకుపడింది వెంకటలక్ష్మి.

"అయితే స్వాతంత్ర్యం ఎవరికుందంటావు?..." అన్నాడు కన్నయ్య కొత్త కుండలో నీళ్లంత చల్లగా.

"దేశంలో స్వాతంత్ర్యమంతా మొగాళ్ల పాలై పోయింది!..."

"లోకంలో స్వాతంత్ర్యమంతా మగాడిదే అయితే, ఆ మగాడిమీద పెత్తనమంతా మీ ఆడాళ్లదేగా!"

"అనుకుంటే జరిగేది కాదుగానీ, నేనీ వూరికి రాణీనైతేనా..."

"ఏం చేసేదానివి?"

"పదిమంది ఆడవాళ్ల ముందరా నిన్ను నిల బెట్టి..."

"నిలబెట్టి?"

"మాయదారి మావలూ! నిన్ను గట్టుకున్న పిల్లముండకు కొబ్బరినూనె ఎందుకు తెచ్చి య్యలేదు?... అని అడిగేదాన్ని!"

"అప్పుడు నే నేమంటానో తెలుసా?... మహారాణీగారూ!... కొబ్బరి నూనె లేకుంటే నా మరదలు పిల్లకు కోపమొస్తుంది. కోపంలో దానిముఖం ఎంత అందంగా వుంటుందో నీకేం దెలుసు? కొబ్బరినూనె తెచ్చిస్తే ఆ అంద మంతా మాయమైపోదా?... అంటాను. అది విని ఆ పదిమంది ఆడవాళ్ళు కూడా ఔనౌ నంటారు." అంటూ కంచంలో చెయ్యి కడుక్కున్నాడు కన్నయ్య.

"కొబ్బరినూనె లేకపోతే నీ బంగారు కొప్పు వన్నె తరిగిపోదులే! తెచ్చుకునేంతవరకు, మంచినూనో, ఆముదమో ఏదో ఒకటి రాసుకో!"

అంటూ పైగుడ్డ భుజాన వేసుకుని వీధిలోకి వెళ్ళిపోయాడు.

రెండు రోజులుగా కన్నయ్యది ఇదే వరస! అలిమాట వినిపించుకోని మగాణ్ణి ఏమనాలి?... కన్నయ్య అనే అనాలి!

... ఒక సామాన్యమైన రైతుకుటుంబం వీడి. వెంకటలక్ష్మి ఆ ఇంటికోడలు. ఆమె ఆ యింటిలో కాలుబెట్టి సంవత్సరమైనా పూర్తి కాలేదు. అనన్యసామాన్యమైన ఆమె కేశ సౌందర్య సంరక్షణకు ఇంతలో భంగం వాటిల్లింది.

వెంకటలక్ష్మి శిరోజాలంటే, మల్లెల చెలువు గోవి మంగళాంగిను అందరికీ అసూయే!... ఆమె జడ అల్లుకొంటే, అది పిరుదులవరకు వేలాడుతుంది. సిగలో కదంబాలు తురుము కొంటే, నీలాకాశంలో హరివిల్లు విరిసినట్టుం టుంది. రంభ వెంకటలక్ష్మి కంటే అందంగానే వుంటుందేమోగాని, వెంకటలక్ష్మి కేశ రామ ణీయకత రంభ కెక్కడిది? ఆమె కేశ సౌంద ర్యంలోని రహస్యం ఏమి?— వెంకటలక్ష్మి ఎల్లప్పుడు కొబ్బరినూనెనే వాడును, ఆమె ఆ ఒక్కటి తప్ప మంచి నూనెగాని, ఆముదంగాని, హెరా యిలుగాని వాడదు; ఇంతవరకూ వాడలేదు. మొన్న ఉదయం తలంటుపోసుకొన్న వెంకట లక్ష్మి యింతవరకు తలకు నూనె రాచుకోలేదు. పొడి వెంట్రుకలనే వీలైనంత అందంగా ముడి వేసుకుంటూ వుంది. మూడురోజులైనా తన కేశరాసికి పట్టిన దుర్గతికి అంతులేక పోయేసరికి ఆమె ఇక సహించలేక పోయింది.

ఇంట్లో అన్నీ వున్నాయి. లేనిదల్లా కొబ్బరి నూనె మాత్రమే...

ఒక అర్ధరూపాయో, పావలానో పెడితే కొబ్బరి నూనె వస్తుంది. అయితే ఆ పావలా ఎక్కడ నుండి వస్తుంది?... పేటలో చిల్లరకొట్లున్నాయి కదా! కొబ్బరినూనె అమ్మినా. వాళ్ళు పావలా వస్తుంది! తనకు పావలా వద్దు. కొబ్బరినూనె కావాలి!

ఎంత చిన్న రైతు అయినా, కొన్ని సమ యాల్లో కొన్ని వందలు చేతిలో మెదులుతూ వుంటాయి. అయితే చాలా సమయాల్లో గాదులు గరిసెలూ గాలించినా చిల్లి గవ్వ దొరకదు. తనకు కొబ్బరినూనె కావలసినప్పుడు కూడానా ఈ లేమి రావాలి?...

"ఒసే! నేను గడ్డికోస్తున్నానే!..." అంటూ కేకవేసి, చెక్కుడుపార, గంప చంకన బెట్టుకుని వెళ్లిపోయింది అత్తయ్య. మునలి మామయ్య వీధిలో రచ్చబండమీద కూర్చుని, చద్దకోపం పలుపుత్రాళ్లు పేనుతున్నాడు... వెంకటలక్ష్మి రెండు నిమిషాలలో వంటఋల్లు సర్దిపెట్టింది.

"వొదినా! వొదినా! వామనగుంట లాడుకుం దాంరా, వొదినా!" అంది పదేండ్ల సీత. "నేను రాను పో! పక్కింటి పల్లను పిలిచి ఆడుకో!" అంది వెంకటలక్ష్మి

ఆమెకు ఏమి తోచలేదు. అద్దంలో ముఖం చూచుకొన్నది. నూనెలేని వెంట్రుకలు ఆమెకు

# గేటు

మాది బావురుమన్నట్లనిపించింది. అద్దం అల మారులో పెట్టి దొడ్లోకి వెళ్ళింది వెంకటలక్ష్మి. ప్రొద్దు ఆకసపు నడబొడ్డు నుండి పడమటి వైపు వకు ఒరిగిపోతూంది. ఆమె మల్లెపందిరి వద్దకు వెళ్ళి నిలబడింది. పందిరంతా మల్లె పూలతో తెల్లగా. ఒత్తుగా పరచుకుని వుంది. రెండు రోజులుగా వెంకటలక్ష్మి కోయని పూవులన్నీ వేలవాలిపోయాయి... ఆమెకు కన్నయ్య మీద మళ్ళీ కోపమొచ్చింది. "ఏమైనా కానీ ఈరోజు ఈ పూవులన్నీ కోసి తలలో పెట్టుకోని తీరాలి. అనుకొన్నది. ప్రక్కనేవున్న మునగ చెట్టు "జానొను:" అన్నట్లనిపించింది.

...ఏదో జ్ఞాపకంవచ్చి. తనలో తానే నవ్వు కొన్నది వెంకటలక్ష్మి ఆ విషయం తాను కన్నయ్యతో చెప్పివుంటే అదిమంచి సరసమే అయివుండేది. అయితే తాను అలిగిందికదా: అలిగినవాళ్ళు అలిగినట్టేక వుండాలి. పరసాలాడ కూడదు. వెంకటలక్ష్మికి రాత్రి కలవచ్చింది. కన్నయ్య పేటకువెళ్ళి. కొబ్బరినూనెతెచ్చి ఆమె చేతికిచ్చి "అలక మానవే చిలకా" అన్నాడు. తాను సీసా అందుకొని. చిలకలా నవ్వి. మల్లె పూలు కోసుకొందామని దొడ్లోకి వెళ్లింది మల్లె పందిలో ఒక్క మొగ్గ అయినా లేదు. 'మల్లె పూవులేమైనాయి:' అంది తాను. మల్లెపూలు

పేటకెళ్ళాయి: కొబ్బరినూనె ఇంటికొచ్చింది:" అన్నాడు కన్నయ్య.

ఈ రోజు రాత్రి ఇద్దరూ రాజీపడ్డ తర్వాత. కన్నయ్యకు ఈ కల సంగతి చెప్పాలనుకొంది వెంకటలక్ష్మి.

ఆమె యింటిలోనుండి దోటి తెచ్చుకొని మదురు గోడపై కెక్కి నిలబడింది. మునగ చెట్టులో నుండి మదురు గోడమీదికి వాలిన చిలక లావుంది — చిలక పచ్చరంగు చీరకట్టుకున్న వెంకటలక్ష్మి చెట్టులోనుండి ఓ గంపెడు మున గాకు కోసింది ఆమె. ప్రహరీగోడ దిగి. ఆ రెమ్మ లన్నీ ఏరి కట్టలు గట్టింది. లెక్కబెట్టితే — పదిహేను కట్టలయినాయి. ఆ కట్టలన్నిటిని — వారం రోజులు క్రిందటకొన్న కొత్త బుట్టలో వేసుకుంది. కొబ్బరినూనె సీసాకూడా అందులో వుంచింది. అరుగుమీద కూర్చొని వామనగుంట లాడుకుంటున్న తన ఆడబిడ్డను కేకవేసి పిలి చింది.

"ఏం వొదినా:"

"చూడు సీతా: ... నేను పేటకెళ్ళి కొబ్బరి నూనె తెస్తాను... నువ్వు ఈలోపల మల్లెపూవు లన్నీకోసి. దండకట్టి పెడతావా: ... మంచి దానివి కదూ:"

"సరే వొదినా:"

వెంకటలక్ష్మి గంప చంకన బెట్టుకొన్నది. ప్రహరీగోడ దాటుకుని వీధిలోకి వచ్చింది ఊరు దాటి. పేటవైపుగా నడువసాగింది. ఒక మైలు దూరం నడిస్తే పేట వస్తుంది. రోజూ తెల్లవారి పూట మలెలచెరువులోని ఆడవాళ్ళు చాలమంది పేటకు పాలు. పెరుగు తీసుకువెళారు. తనకు మాత్రం - ఇటువంటి పని ఎప్పుడూ అలవాటు లేదు.

వెంకటలక్ష్మి పొలాలు దాటుకొని మామిడి తోపు మధ్యగా నడిచిపోతూ. చుట్టూ ఒకసారి చూచి. ఎవ్వరూ లేరని రూఢిపరచుకొన్న తర్వాత చిన్నగా "మునగాకమ్మో!" అంది. పేటకు వెళ్ళి వీధుల్లో ఎలా అరవాలి: ఇలాగే కేక పెట్టాలన్నమాట: "మునగాకమ్మో!"... కోయిలై పోయి. మామిడాకుల్లో దాగుకొందామా అన్నంత సిగ్గు క్రమ్ముకొనింది వెంకటలక్ష్మిని. మామిడి చెట్ల నుండి వీచిన పిలగాలికి నూనెలేని ఆమెకురులు చెల్లాచెదురుగా రేగి. ఆమె చెవుల మీదికి ప్రాకి. దీనంగా "మాగతి మరిచిపోతు న్నావు సుమీ:" అన్నాయి. వెంకటలక్ష్మి ముందుకు నడిచింది.

పేట పొలిమేరలు చేరుకున్నది. పేట చివరి వీధిలో అడుగు పెట్టింది. "మునగాకమ్మో:" అని కేక వేయడానికి నోరురాక. ఎలా అమ్మకో వాలో తోచక — సగం వీధివరకు నడిచివెళ్లింది.

"వెంకటలక్ష్మీ:"

ఎవరిదా పిలుపు:

"నేను:" అన్నది బుట్టలోని కొబ్బరిసీసా. "ఎంత దూరం నడుస్తావే పిచ్చిదానా: త్వరగా ఈ మున గాకును వదిలించుకో: కొబ్బరినూనె లేనిదే ఇక నేనా యింటిగడప తొక్కను: ఊహుం — తొక్కను:" అన్నది.

వెంకటలక్ష్మి ఒక ఇంటిముందు ఆగింది. దాదాపుగా మూసివున్న ఆ ఇంటి తలుపువద్ద నిలబడి అంటూ "ఏమమ్మో: ఎవరులోపల:" అన్నది.

ఆ ఇంటి ఇల్లాలు తలుపుతెరిచి "ఏం కావాలి:"అన్నది.

"మునగాకు కావాలా:"

"కట్ట ఎంత:"

"మూడు పైసలు:"

"చిల్లరలేదు. డబ్బు రేపు వచ్చి తీసుకుం టావా:"

అయ్యో రాత: దరిద్రుడు తావమాడబోతే వడగండ్ల వాన గురిసిందట... "రేపు రానమ్మా నేను."

"అయితే మునగాకు వద్దు:"అంటూ ఆ మహా ఇల్లాలు తలుపు వేసుకొన్నది.

మునగాకు అమ్ముకొలేనేమోనని భయం వేసింది వెంకటలక్ష్మికి. మరి రెండు మూడిండ్లు దాటి. ఒక ఇంటి పంచన కొందరు అమ్మ లక్కలు వీధి రాజకీయాలు వెలగబెడుతూ వుంటే అక్కడ ఆగింది. తన అదృష్టం బాగున్నట్టే వుంది. బుట్ట దించగానే. ఆడవాళ్ళందరూ గొంగళి పురుగుల్లా మునగాకు మీదికి దండె త్తారు.



ఎంబ్రాయిడరీ డిజైన్
పంపినవారు. బాలకృష్ణవేణి




సొగసైన కురులు
రీటా
ఏపుగా, అందంగా జుట్టును పెంచుతుంది

ఒకరి శిరోజ సౌందర్యంచూచి మరొకరు ఇక ఎంతమాత్రం అసూయపడవలసిన అవసరం లేదు. రీటా వాడి మీ కురుల సౌభాగ్యాన్ని వృద్ధి చేసుకోండి.




ఏటో కంపెనీ, మద్రాసు 1
R-22. T8

## గాథావళి - 59

## "అడుగు జాడలు"

థామస్ యంగ్ అని ఫ్రాన్స్ దేశానికి చెందిన ఒక భౌతిక శాస్త్రజ్ఞుడు ఇతర భాషలు నేర్చుకోవాలనీ, కళల్లో ప్రావీణ్యం సంపాదించాలనీ, బహు ఆరాటపడేవాడు.

ఎడిన్‌బరోలో డాన్సింగ్ నేర్చుకోడానికి వచ్చి, మొదటిపాఠం నేర్చుకున్న రోజు వాళ్ళు నృత్యంచేసి వెళ్ళారు.

థామస్ యంగ్ స్నేహితులు కొందరు అతనొచ్చాడు కదా కలుసుకుందామని వెళితే వాళ్ళకి కనబడ్డ దృశ్యం యిదీ:

అప్పుడే పాఠం చెప్పి వెళ్ళిన నరకుల అడుగుజాడలు గమనించుకొంటూ, ఒక స్కేలు బద్దా, కంపాసూ పట్టుకొని, ఆ అడుగుజాడల స్థానాల్ని కొల్చుకుంటూ, వాటిద్వారా, ఆ భంగిమల్లోని క్లిష్టతను సాధించటానికి ప్రయత్నిస్తున్నాడు థామస్ యంగ్!

---

"కట్ట మూడు పైసలే!! అవ్వ! ఎంత నేర్పారమ్మా ఈ పల్లెటూరివాళ్లు! పండగనాటికైతే ఆ మూడు పైసలు బెట్టి మూడు కట్టలే కొనుక్కొవచ్చునే" అన్నది ఒక బేరాల పెద్దమ్మ.

"అమ్మమ్మా! ఎంత నేర్పారమ్మా ఈ బస్తీల వాళ్ళు!" అనుకొన్నది వెంకటలక్ష్మి. మనస్సులో.

"మూడు పైసలంటే కుదరదే పిల్లా! కట్టకు రెండు పైసలిస్తాము. ఇస్తే ఇవ్వు. ఇవ్వకుంటే పో!" అన్నది పెద్దమ్మ. అంతకంటే దయ చూపలేనన్నట్లు.

"పెద్దమ్మా! ఎప్పుడూ ఇట్లా వచ్చి ఎరగను. ఈ మునగా మిరపకాయలు, కొబ్బరినూనె కొనుక్కుపోదామనుకున్నాను ఈ ఆకు గోసి, దులిపి, కట్టలు గట్టి ఇంతదూరం తెచ్చేసరికి నా రెక్కలు పడిపోయాయి. మీరేమో పజ్జీ తాగినంత చల్లగా రెండు పైసలేస్తున్నారు. కానీ, తల్లీ! అట్లాగే కానీ!" అంటూ వెంకటలక్ష్మి గంపబోర్లించినది. మునగాకు కట్టలు చిటికెలో మాయమైపోయినాయి. అమ్మలక్కలందరూ తలా ఒకటి రెండు కట్టలు చేజిక్కించుకున్నారు.

రెండు పైసలు. నాలుగు పైసలూ చొప్పున వాళ్ళు ఒక్కొక్కరూ ఆమెకు డబ్బులిస్తూ వున్న దుర్ముహూర్తంలో ఆ యింటి దగ్గర. దూసుకు వెళ్తున్న తుపాకీ గుండు మధ్యలో టక్కున ఆగిపోయినట్లు. హఠాత్తుగా ఒక సైకిలు వచ్చి ఆగింది. చూలవు సొగసూ మాటల దురుసూ అయిన నూత్న యౌవను డొకడు సైకిలుపైనుండి దిగి, వెంకటలక్ష్మి దగ్గరికి వచ్చాడు.

"ఏమది! మునగాకా?" అన్నాడు.

"ఔనయ్యా! ఇక లేదు! అయిపోయినై!" అన్నది వెంకటలక్ష్మి.

"ఉన్నా, నా కొద్దుగానీ. గేటు కొన్నావా?"

"గేటేమిటి!"

గేటేమిటా? పాపం. వెంకటలక్ష్మికేం తెలుసు? తెలిసివుంటే. మరో పదిహేను కట్టలు ఎక్కువే తెచ్చి వుండేది.

వెంకటలక్ష్మీ! అవధరింపుము. పంచాయతీ బోర్డువారు పెంట దిబ్బలను. చెరువులోని చేపలను వేలానికి పెట్టినట్లే - వారపు సంతకుగానీ, రోజూ మార్కెట్టుకుగానీ బయటినుండి పేటలోకి వచ్చే వస్తు సర్వస్వం మీదా పన్నువేసి రాబట్టుకొని అనుభవించుకొనే హక్కును కూడా సంవత్సరానికోసారి వేలానికి పెట్టి అమ్ముతారు. వెయ్యో. వెయ్యిన్నరో. రెండువేలో పెట్టి ఎవడో వంకాయల ఓబులయ్య ఆ హక్కును కొనుక్కున్నాడనుకో? పాత కాలాన్లో జమీందార్లు ఊళ్ళమీద పడితే వంకాయల ఓబులయ్య వీధులవెంట పడతాడు. వేలంలో అతను పెట్టిన ప్రతి రూపాయి అతనికి ఒక్కొక్క కన్నె మొలుస్తుంది. పేట ఒక లంక! ఇక వంకాయల ఓబులయ్య - లంకిణి; తప్పం చెల్లించి చీటీ తీసుకోనిదే - సాక్షాత్తు ఆ హనుమంతుడైనా - బుట్టతో పేటలోకి వెళ్ళిరాలేడు.

"చీనీపండ్లా? పెట్టు రూపాయి!"

"కాయగూరలా? కట్టూ ముప్పావలా!"

"చీపురుకట్టలా? చెప్పానుగా అర్ధరూపాయని."

"మోదుగాకులైతేమాత్రం? మొహమాటం లేదు. ముప్పైపైసలు!"

"కరేపాకేనా? కొట్టేయ్ పావలా!"

... ఇదీకథ! ఈ తతంగానికంతా "గేటు" అని పేరు!

కాళ్ళుజేతులైనా ఆడక. బతేపల్లి కట్టెబొమ్మలా నిలబడిపోయింది వెంకటలక్ష్మి. "మునగాకైనా ముడుపు పావలారా అబ్బీ అన్నాడు మానాన్న" అన్నాడు వంకాయల ఓబులయ్య సుపుత్రుడు.

"అంతా అమ్మితే నాకొచ్చిందే పావలా? ఇక ముడుపేమిచ్చుకోమంటావు? ..."

"బండెడు ఆకుదెచ్చి పాతిక రూపాయలకైనా అమ్ముకో! వినేవరొద్దన్నారు? మునగాకుకు పావలా యివ్వాల్సిందే!"

ఇయ్యకపోతే?"

"ఇవ్వద్దు! బుట్ట లాక్కుంటాను!"

వెంకటలక్ష్మి కిక్కురుమనకుండా. చేతనున్న మప్పై పైసల్లోనుంచి పావలాతీసి వాడికిచ్చేసింది. పావలా తీసుకుని అతగాడు జేబులోనుంచి బిల్లు పుస్తకంలాంటి దొకటి పైకితీసి తేదీవేసి ఒక చీటీ చింపి ఆమె చేతికిచ్చాడు.

చంకన ఖాళీబుట్టతో. బుట్టలో ఖాళీ సీసాతో. చేతి వ్రేళ్ళసందున గేటు చీటీతో వెంకటలక్ష్మి తిరుగుముఖం పట్టింది. ఆమె ముఖం విచారంతో. అవమానంతో విండిపోయింది. ఇప్పుడామెకు కొబ్బరినూనె కావాలనిపించలేదు గానీ. ఆ సైకిలువాడు మల్లెలచెరువుకువస్తే. వాణ్ణి ఇంట్లో పెట్టి తాళంవేసి, ఎండుమిరపకాయల పొగ వేయాలనిపించింది.

వెంకటలక్ష్మి మల్లెలచెరువు చేరుకునేసరికి సాయంకాలమైంది. పేటలో పంచాయితీ బోర్డు సైరను గుయ్యిమన్నది. ఆమె ఇంటికి చేరువైంది. పారిగోడ గుమ్మందగ్గరే కన్నయ్య విలుచొని వున్నాడు. ఆమె అతన్ని తొలగించుకొని ఇంటిలోపలకి వెళ్ళింది. ఆమె వెనుకనే అతనూ వెళ్లాడు. వెంకటలక్ష్మి బుట్టకింద పెడుతూంటే సీత హుషారుగా కేకవేసింది... "పూవులుకొని దండ కట్టేశాను వాదినా!"

కన్నయ్య ఆమెను పలకరించాడు. "ఏమిటే! పేటకెళ్ళావట! సీత చెప్పింది!"

వెంకటలక్ష్మి మొగుడి ముఖంలోకి చూసి తలదించుకొంది! అభిమానమూ. భంగపాటూ కన్నీళ్ళుగామారి. ఆమె చెంపలమీదుగా జారినవి.

"అదేమిటే? ఏం జరిగిందేమిటే!"

వెంకటలక్ష్మి తన చేతనున్న చీటీని అతని చేతికందించింది. కన్నయ్య ఆచీటీని పరీక్షగా చూశాడు. బుట్టలోని ఖాళీసీసాను చూశాడు. చిరునవ్వు నవ్వుతూ యిలా అన్నాడు: "వెంకటలక్ష్మీ ఆడదానికి స్వాతంత్ర్యం వుండగూడదని నేనను. అయితే అస్వాతంత్ర్యానికి కూడా ఒకహద్దువుంది. ఆడది ఆ గీటు దాటిందా - ఏమౌతుంది? ... నీలాగా నష్టాల పాలౌతుంది! సీతమ్మ వారంతటి మహాసాధ్వికూడా గీటు దాటినందుకే గదా. కష్టాల పాలయింది?... పిచ్చి మొగమా! కొబ్బరి నూనెతెచ్చి అగూట్లో పెట్టాను. వెళ్ళితీసుకో పో!"